మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline
NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 27.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14
సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 182 ‖ వెల (Price) రూ.6.50

శుక్రవారం, సూర్యోదయం: 6-44, సూర్యాస్తమయం: 5-50. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి రాత్రి 2-27 వరకు. నక్షత్రం: విశాఖ రాత్రి 8-28 వరకు. వర్జ్యం: రాత్రి 12-46 నుంచి రాత్రి 2-29 వరకు. రాహుకాలం: ఉదయం 10-54 నుంచి పగలు 12-17 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-58 నుంచి ఉదయం 9-42 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-23 వరకు. అమృతకాలం: ఉదయం 10-49 నుంచి ఉదయం 12-34 వరకు.




# మౌనలోకాలకు మన్మోహన్

## భారత ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, మాజీ ప్రధాని ఇకలేరు

- ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- ఐదు దశాబ్దాలపాటు వివిధ హోదాల్లో దేశానికి సేవలు
- పీవీ నాయకత్వంలో భారత గతిని మార్చిన ఆర్థికవేత్త
- సరళీకృత విధానాలతో సంక్షోభాలను తప్పించిన ధీశాలి
- ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం సాకారం
- రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖుల సంతాపం
- వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించిన కేంద్రం

భారత మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్యంతో బాధపడుతున్నా, వీల్‌చైర్‌కే పరిమితమైనా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. పీవీ నాయకత్వంలో నడిచి, ఆర్థిక సంస్కరణలకు బాటలు పరిచిన దార్శనికుడు మన్మోహన్. సరళీకృత ఆర్థిక విధానాలతో.. మౌనంగానే దేశగతిని మార్చారు. ఆరు దశాబ్దాలపాటు రాజకీయాల్లో అజాతశత్రువుగానే ఆయన కొనసాగారు. మన్మోహన్‌సింగ్ మృతిపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు, రాజకీయవేత్తలు సంతాపం వ్యక్తంచేశారు. › 7

### అరుదైన రాజనీతిజ్ఞుడు

- మాజీ ప్రధాని మృతిపై కేసీఆర్ దిగ్భ్రాంతి
- స్థితప్రజ్ఞత, విద్వత్తు కలిసిన వ్యక్తిత్వం
- క్యాబినెట్ సహచరుడిగా ఆయనతో కలిసి పనిచేయడం గొప్ప అనుభూతి
- తెలంగాణ ఉద్యమానికి మన్మోహన్ సంపూర్ణంగా మద్దతిచ్చారు: కేసీఆర్



మారేడ్‌పల్లిలోని తన నివాసం నుంచి ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

## దళితబిడ్డ ఎర్రోళ్ల అరెస్టు

**కోర్టు ఆదేశాలతో విడుదల**

- తెల్లవారుజామునే ఇంటికి పోలీసులు
- నోటీసులు ఇచ్చేందుకని చెప్పి అరెస్ట్
- అడ్డుకున్న బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- ఎర్రోళ్ల అరెస్ట్‌పై నాంపల్లి కోర్టు అక్షింతలు
- సొంత పూచీకత్తుపై శ్రీనివాస్ విడుదల
- ధర్మమే గెలిచిందన్న బీఆర్‌ఎస్ నేత › 3

# రైతు నెత్తిన సర్వే పిడుగు!

**భూ..హారతి!**

## భూమి అమ్మాలన్నా, కొనాలన్నా డిజిటల్ సర్వే తప్పనిసరి

**ప్రస్తుతం**

ఒక రైతు ఏదైనా అవసరానికి తన భూమిని అమ్ముకోవాలంటే సులభంగా పని జరిగిపోతున్నది. మీ సేవకు వెళ్లి స్లాట్ బుక్ చేసుకొని, నిర్ణీత సమయంలో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే అరగంటలోనే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ పూర్తవుతున్నది. అధికారులను బతిమిలాడాల్సిన పనిలేదు. ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదు.

**కొత్త చట్టంలో..**

కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత భూమి అమ్మాలన్నా, కొనాలన్నా సర్వే తప్పనిసరిగా చేయించాల్సి ఉంటుంది. ఒక రైతు తన భూమిని అమ్మాలంటే ముందుగా సర్వే కోసం దరఖాస్తు చేసుకోవాలి. సర్వేయర్ వచ్చి, భూమిని కొలిచి హద్దులతో డిజిటల్ మ్యాపులను రైతుకు ఇవ్వాలి. ఆ తర్వాత స్లాట్ బుక్ చేసుకొని, తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే రిజిస్ట్రేషన్ జరుగుతుంది.



- సర్వేయర్ కొలిచి మ్యాప్ ఇస్తేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ
- ఆ బాధ్యతంతా రైతుదే.. కొత్త చట్టంలో నిబంధన
- మండలాల్లో సగటున రోజుకు 15 భూ రిజిస్ట్రేషన్లు
- తాజా నిబంధనతో రోజుకు 2 రిజిస్ట్రేషన్లూ గగనమే
- రాష్ట్రంలో 250 మంది సర్వేయర్లు... తీవ్రంగా కొరత
- డిమాండ్ కారణంగా పైరవీలు, అవినీతికి ఆస్కారం
- అదనపు చార్జీ చెల్లించినా.. చేయితడపక తప్పని స్థితి

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న 'భూ భారతి' చట్టం రైతుల పాలిట పిడుగుగా మారనున్నది. భూమి క్రయవిక్రయాలు జరపాలంటే సర్వే తప్పనిసరిగా చేయించాలని చట్టంలో నిబంధన విధించింది. దీంతో ఒక రైతు తన పొలాన్ని అమ్మాలంటే ముందుగా సర్వే కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సర్వేయర్ల కొరత తీవ్రంగా ఉన్నది. రెండుమూడు మండలాలకు కలిపి ఒక సర్వేయర్ చొప్పున కొనసాగుతున్నారు. ఒక్కో సర్వేయర్ వద్ద పదుల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సర్వే కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేస్తే కనీసం మూడునాలుగు వారాల తర్వాతే సర్వే చేస్తున్నట్టు రైతులు చెప్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక రైతు ఏదైనా అత్యవసరంగా తన పొలాన్ని అమ్మడం సాధ్యమేనా? అనే చర్చ జరుగుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో 612 రెవెన్యూ మండలాలు ఉన్నాయి. ప్రభుత్వం మండలానికి ఒక సర్వేయర్‌ను కేటాయించింది. 250 మంది సర్వేయర్లే › 2వ పేజీలో



సినీ ప్రముఖుల భేటీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌కు శాలువా కప్పుతున్న నటుడు నాగార్జున

## సినిమా పరిశ్రమపై సెస్!

- యంగ్ ఇండియా స్కూళ్ల కోసం వసూలు
- ప్రతిపాదనకు చిత్రపరిశ్రమ సహకరించాలి
- సినీరంగ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం
- సినీప్రముఖులతో భేటీలో రేవంత్, భట్టి › 11
- బెనిఫిట్ షో, రేట్లు చిన్న విషయం: దిల్‌రాజు
- అవి లేకుంటే ఖర్చులు రావు: మురళీమోహన్




కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించి, ఆయన తండ్రితో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న హరీశ్

## 'గురుకులాల' గర్భశోకం సీఎంకు పట్టదా?

- మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య కారకులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించిన హరీశ్‌రావు

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ పూర్తిగా కోలుకొని మళ్లీ మామూలు మనిషిలా బయటకు రావాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆకాంక్షించారు. కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను హరీశ్‌రావు నేతృత్వంలోని › 3వ పేజీలో



9 నెలలుగా రాని జీతం..

### కారోబార్ మృతి

- పూట గడవక అవస్థలు.. దానికితోడు అనారోగ్యం
- ఈ పాపం సర్కారుదేనన్న కార్మిక సంఘాలు › 11



పోలీసులు విచారణకు పిలిచారని

### యువతి ఆత్మహత్య

- తండ్రి కేసులో స్టేషన్‌కు రప్పించడంతో మనస్తాపం
- ఉరి వేసుకున్న దీప్తి › 11



### లంచం ఇస్తేనే కరెంట్!

- ఐదురోజులుగా నిలిచిన విద్యుత్తు సరఫరా
- విద్యుత్తు సిబ్బంది తీరుపై భగ్గుమన్న రైతులు › 2
- రేగోడ్ సబ్‌స్టేషన్ భవనం ఎక్కి నిరసన



## 'రియల్' ఢమాల్

- కుప్పకూలిన హైదరాబాద్ రియల్టీ
- అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో 47% పడిపోయిన ఇండ్ల అమ్మకాలు › 14
- 'బయ్యర్స్ డిలైట్' నివేదికలో వెల్లడి
- కొత్త ప్రాజెక్టులు రావట్లేదన్న అనరాక్
- హైడ్రా, కాంగ్రెస్ సర్కారు చర్యలతో పెట్టుబడిదారుల్లో భయాందోళనలు

### సివిల్ సప్లయ్‌కి వెయ్యి కోట్ల నష్టం! › 3

- సీఎమ్మార్ గడువు పొడిగించని కేంద్రం
- మిల్లర్ల వద్దే 3 లక్షల టన్నుల సీఎమ్మార్
- అధికారుల నిర్లక్ష్యంతో ఆర్థిక భారం

### అటకెక్కిన వార్ధా ప్రాజెక్టు

- కాంగ్రెస్ సర్కారు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం!
- డీపీఆర్‌ను తిప్పిపంపిన కేంద్ర జలసంఘం
- ప్రాణహితపైనా ముందడుగు వేయని వైనం
- మాటలే తప్ప చర్యలు శూన్యం › 2
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు అందని సాగునీరు



## పత్తి ధరపై ఆందోళన

**సీసీఐ తీరుపై రైతుల ఆగ్రహం.. బేలలో రహదారిపై బైఠాయింపు**

ఆదిలాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ) : గిట్టుబాటు ధర కల్పించాలంటూ ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలో పత్తి రైతులు గురువారం ఆందోళన చేపట్టారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి ధర రూ.50 తగ్గించడంపై వారు జాతీయ రహదారిపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. రైతుబంధు, రూ.2 లక్షల రుణమాఫీ వర్తించక ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నామని, పత్తి ధర తగ్గడంతో ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. పెట్టుబడులు, కూలీల ధరలు బాగా పెరిగాయని, అకాల వర్షాలతో దిగుబడులు తగ్గాయని, ధర తగ్గడంతో తమ పరిస్థితి మరింత అధ్వానంగా తయారైందని అన్నారు. సీసీఐ అధికారులు పత్తి ధర తగ్గించకుండా చూడాలని కోరారు.



**ధర తగ్గింపు అన్యాయం**

నేను 11 ఎకరాల్లో పత్తి సాగు చేశా. ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటివరకు 48 క్వింటాళ్ల పంట అమ్మిన. ఇంకా 50 క్వింటాళ్ల పంట చేనులో ఉన్నది. కూలీల కొరత కారణంగా పంట తీయడంలో జాప్యం అవుతున్నది. మండలంలో రైతులు ఇంకా సగం పంట కూడా విక్రయించలేదు. మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7,521 ప్రకటించిన సీసీఐ అధికారులు రూ.50 తగ్గించడం అన్యాయం. సీసీఐ నిర్ణయంతో మేం భారీగా నష్టపోతున్నాం.

**- సంతోష్, రైతు, దహెగాం**

## వడ్లకు బోనస్ ఇంకెప్పుడిస్తరు?

**పక్షం రోజులు దాటినా అందని డబ్బులు**

**జమాల్‌పురంలో రైతుల ఆందోళన**



పర్వతగిరి, డిసెంబర్ 26 : వడ్లు విక్రయించి పక్షం రోజులు దాటినా బోనస్ ఇంకెప్పుడిస్తారంటూ రైతులు ఆందోళనకు దిగారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం జమాల్‌పురం గ్రామంలో నవజీవన్ రైతు సహకార సొసైటీ రోళ్లకల్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన సన్న వడ్లకు బోనస్ పడలేదని గురువారం 30 మంది రైతులు నిరసన చేపట్టారు. ధాన్యం డబ్బులు వచ్చినా బోనస్ మొత్తం రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగినా వారు పట్టించుకోవడం లేదని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి బోనస్ డబ్బులు వచ్చేలా చూడాలని కోరారు.

